# పాపం సుబ్బారావు!

రచన :
శ్రీ బత్తుల వి. దుర్గాప్రసాదరావు

సుబ్బారావుకు లాటరీలో మూడవ బహుమతి వచ్చింది. ఆ విషయం ఇంట, బయట తెలీకుండా జాగ్రత్త పడ్డాడు. కారణం, తన తల్లి గొప్ప పిసినారి – గయ్యాళి. అతని కొచ్చిన జీతాన్ని పైసలతో సహా తీసుకొని, అక్షరాల అయిదు రూపాయలు అతని చేతిలో పెట్టి, నెలంతా సరిపెట్టుకో మనేది! ఎప్పుడైనా సుబ్బారావు 'ఊఁ...ఆఁ' అంటే, ఇంతే సంగతులు! అతనిని వీధిలో నిలబెట్టి గోల చేసేది. తల్లినోరు తెలిసిన అతను అలాంటి సంఘటనలు జరక్కుండా ముందే జాగ్రత్త పడుతుంటాడు. సర్దుకు పోతుంటాడు. ఇక, బయట తెలిస్తే, పార్టీలకని, వాటికని, వీటికని ఖర్చు. ముఖ్యంగా ఎలాగోలా తనతల్లి చెవిన ఈ విషయం పడక పోదు! అప్పుడు తన ఆనందం 'గోవిందా! గోవిందా!' అందుకే ముందే జాగ్రత్త పడ్డాడు.

చేతి కందిన బహుమతి మొత్తం, 2,000 రూపాయలను చూసి ఉప్పొంగి పోయాడు సుబ్బారావు. తనాలోచించి పెట్టుకున్న కార్యక్రమాన్ని అమలు జరుపడం మొదలు పెట్టాడు.

ఆషాఢ మాసమని తన పుట్టించిలో వున్న భార్యకు ఉత్తరం వ్రాశాడు తనను ఎప్పుడు కలవాలో!

తల్లితో అబద్ధం చెప్పాడు – ఆఫీసుపని మీద పదిరోజులు క్యాంపు వెళ్తున్నానని!

ఆ రోజు, తన భార్యను కలిశాడు సుబ్బారావు. సినిమా మేటనీకి వెళ్ళారు దంపతులు.

'ఇదేమిటిని!!' అడిగింది సుబ్బారావు భార్య, సుబ్బారావుని గొప్పగా నవ్వేశాడు సుబ్బారావు. పిమ్మట తనకు లాటరీలో బహుమతి వచ్చిన సంగతి చెప్పాడు. తను జరప నున్న మిగతా కార్యక్రమాన్ని వివరించాడు. అలా భార్య మెప్పును మొదటి సారిగా పొందాడు సుబ్బారావు.

'హనీమూన్' ట్రిప్‌గా భార్యతో కలిసి బెంగుళూరులో ఓ ఖరీదైన హోటల్‌లో బస చేశాడు.

రాజ భోగాలనుభవించాడు.

ఆరోజ తిరుగు ప్రయాణం మొదలు పెట్టాడు.

భార్యను ఆమె పుట్టింటి వాళ్ళ వూళ్ళో విడిచి పెట్టేసి, వెంటనే తనూరు బయలు దేరాడు.

తనింటి ముందు రిక్షాదిగాడు. రిక్షావాడికి డబ్బులిచ్చేశాడు. ఇంకా బహుమతి మొత్తంలో అయిదు పైసలు మిగిలాయి. వాటినీ రిక్షా వాడికే ఇచ్చేసి, చేతులు దులిపేసుకున్నాడు. ఇంటిలోకి నడిచాడు. బ్రీఫ్‌కేస్‌తో తిన్నగా ఈలవేసుకుంటూ.

'వచ్చావా! నీ కోసమే చూస్తున్నాను' కుణమూగి, 'నీకు లాటరీలో బహుమతి వచ్చిందటగా!' అనడిగిన తన తల్లి వంక ఉలిక్కిపడి చూశాడు సుబ్బారావు.

'ఏమిటా చూపు? ఏం తెలీనట్టు! డబ్బు కూడా తీసుకున్నావటగా ఆ లాటరీ వాళ్ళు టెలిగ్రాం ఇచ్చారు, తింది కక్కమని. నీ టేబిల్ మీద వుందా టెలిగ్రాం. గంట క్రితం వచ్చిందది ప్రక్కింటి రామారావు చేత చదివించాను

ఏమిటోనని నిజం చెప్పు, ఆ డబ్బు పట్టుకొని ఎటు వెళ్ళావు? నా మీద ఒట్టెయ్యి నువ్వు నిజంగా ఆఫీసు పనిమీదే వెళ్ళావా?'

సుబ్బారావు జవాబులు చెప్ప(లే)క, దడదడ లాడుతూన్న గుండెలతో తనగదిలోకి నడిచాడు. టేబిల్ మీదున్న టెలిగ్రాం నందుకున్నాడు. గబగబా చదవ నారంభించాడు. అందులోని విషయం ఇది -

'తనకు మూడవ బహుమతి వచ్చిందంటూ, ఆడబ్బు పంపించమని కోరుతూ, మరొకరు మాకు టిక్కెట్టు పంపారు. కాని అదే నెంబరు ఉన్న టిక్కెట్టుతో మీరు ఇంతకుముందు డబ్బుతీసుకున్నారు. ఒకే నెంబరుగల టిక్కెట్లు రెండు ఎలా వచ్చాయో మాకర్థం కావడం లేదు! కనుక ఈ సమస్య పరిష్కార మయ్యేంత వరకు ఆ డబ్బు మీ వద్ద ఉండకూడదు. వెంటనే ఆ డబ్బు వాపసు చెయ్యండి, లేదా మీపై నేరారోపణ చర్యతీసుకోగలం. గ్రహించండి.'

సుబ్బారావుకు భ్రమ పట్టినట్టయింది.

★

ప్రీమియర్ కార్పొరేషన్ వారి అపూర్వ తయారింపులు.



* తక్కువ విద్యుచ్ఛక్తి
* దీర్ఘకాల మన్నిక
* మీకు ఎప్పటికీ శ్రమ నివ్వదు.




: మా తయారింపులు :

- మోనోబ్లాక్
- బెల్టు పంపు
- డొమెస్టిక్ పంపు
- మోటారు పంపు
- ఎలెక్ట్రిక్ మోటార్
- జెట్ పంపులు
- వెట్ గ్రైండర్స్

: తయారించువారు :

PHONE : 22408

**Premier Corporation**

( Prop : P. V. JAGADEESAN )

Papanaikanpalem,

COIMBATORE - 641 037

--: Our Sister Concerns :--

**PRIMIER AGRO CORPORATION**

Coimbatore - 37

**PRIYA CORPORATION**

Coimbatore - 37